RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:10 TUESDAY ,MAY 12,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :10 మంగళవారం, మే 12, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

# మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులను - మిగతా2లో



## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు..

# తెలంగాణకు ఏం ఇచ్చారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు. బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు. - మిగతా2లో

# జవాబుదారీతనం లేని ప్రధాని ప్రసంగం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మోదీ జవాబుదారీతనాన్ని కోల్పోయారని అన్నారు. ప్రజలు ఏం కొనాలో ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారంటూ మండిపడ్డారు. తెలంగాణ సభలో మోదీ చెప్పినవి ప్రబోధాలు కావని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు అని అన్నారు. రాజీపడిన ప్రధాని మోదీ.. దేశాన్ని నడపడం కష్టమన్నారు.ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైనే నెట్టేస్తున్నారని, ఆయన - మిగతా2లో



# ఆర్థిక పరిస్థితి పై దిగజారి మాట్లాడవద్దు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేసి 24 గంటలు గడవక ముందే ప్రతిపక్షాలు ఆయనపై విమర్శలకు దిగాయి. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే.స్టాలిన్ విజయ్ ప్రసంగాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక పనితీరును విమర్శించడంపై సీఎం విజయ్‌ను హెచ్చరించారు స్టాలిన్. అప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న విజయ్ మాటల్ని తప్పుబట్టిన ఆయన.. అబద్ధపు ప్రచారాలు - మిగతా2లో



# మోర్తాడ్‌లో రైతుల రహదారి ధర్నా

### అధికారులు స్పందించడం లేదన్న మాజీమంత్రి వేముల



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేపట్టాలని, తరుగు దోపిడీని అరికట్టాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై కలెక్టర్‌కు, మంత్రులకు ఎన్నిసార్లు ఫోన్ - మిగతా2లో

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా

# గద్వాల విజయలక్ష్మి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు చైర్‌పర్సన్‌గా మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో - మిగతా2లో



## బండి కుమారుడి కేసు పై

# సీఎం సీరియస్

### సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని - మిగతా2లో



# గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

తెలంగాణ పత్రిక ప్రతినిధి

లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి - మిగతా2లో



# కాజా టోల్‌గేట్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. గుంటూరు – విజయవాడ జాతీయ రహదారి సమన్వయం చేస్తూ కాజా టోల్‌గేట్ సమీపాన నిర్మించిన వెస్ట్ బైపాస్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కేంద్రమంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. - మిగతా2లో



## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు..
# తెలంగాణకు ఏం ఇచ్చారు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ పై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి సవాల్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, “రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికే మోదీ వచ్చారా?” అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

## ఆర్థిక పరిస్థితి పై దిగజారి మాట్లాడవద్దు

-మొదటిపేజీ తరువాయి

ఆపాలంటూ చురకలంటించారు. 'ప్రభుత్వం వద్ద డబ్బులేదని వెంటనే చెప్పడం ప్రారంభించవద్దు. డబ్బు ఉంది.. కావాల్సింది దానిని ప్రజలకు ఇవ్వాలనే సంకల్పం, పాలించే సామర్థ్యం. ఐదేళ్లుగా కొవిడ్, వరదల వంటి సంక్షోభాలు సహా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోరాడుతూనే.. మేం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం. 'గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పును వదిలేసి ఖజానాను ఖాళీ చేసింది' అనే ఆరోపణను మీ మొదటి ప్రసంగంలోనే ప్రస్తావించారు. నిజానికి రాష్ట్రంలో అప్పు పరిమిత స్థాయిలోనే ఉంది. ఫిబ్రవరి బడ్జెట్‌లోనే మేం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని స్పష్టంగా వివరించాం. ఆ విషయం మీకు తెలియదా? మీకు ఓటు వేసిన ప్రజలను మోసం చేసి.. విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయవద్దు! 'ఆచరణాత్మకంగా సాధ్యమయ్యే వాగ్దానాలు మాత్రమే ఇస్తాను' అని చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు.. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాలనను ప్రారంభిస్తున్నారు. మాలాగే మీరు కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేర్చాలనే మెళకువలను త్వరలోనే తప్పకుండా నేర్చుకుంటారని నమ్ముతున్నాను. మీకు ఓటు వేసిన ప్రజలతో పాటు నేనూ అదే ఆశిస్తున్నాను. మీ పాలనలో తమిళనాడు అభివృద్ధి ప్రస్థానం కొనసాగాలని మరోసారి నా శు భాకాంక్షలు!' అని తన సందేశాన్ని ముగించారు స్టాలిన్. కాగా.. కేంద్రంలో డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన కాంగ్రెస్ మద్దతుతో ఆదివారం టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం విజయ్‌కు ఎక్స్ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు స్టాలిన్. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విజయ్ సంతకం చేసిన ప్రకటనలను కూడా ఆయన స్వాగతించారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం వంటివి ప్రధాన ప్రకటనలలో ఉన్నాయి.

## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

-మొదటిపేజీ తరువాయి

మాత్రం జవాబుదారీతనం నుంచి తప్పించుకు తిరుగు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయని తెలిపారు. రెండు నెలల నుంచి ప్రజల పై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోందని వెల్లడించారు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలు పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగిం చాలని కోరారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాను వినియోగించాలన్నారు. ఇవన్నీ కూడా ప్రజలను అప్రమత్తం చేసేవిగా లేవని రాహుల్ అన్నారు. కేవలం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమని అన్నారు.

## గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

-మొదటిపేజీ తరువాయి

స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేత పై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వం లో వరంగల్ జిల్లాలో ఎన్నో ఆలయాలను పునరద్ధరించామని గుర్తు చేశారు. రామప్ప ఆలయానికి బీఆర్ఎస్ యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధ్వంసం చేసిన శివాలయాన్ని పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సూదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, అరూరి రమేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగు తున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు. అలాగే తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రధాని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నోసార్లు కలిసినా.. కేంద్రం నుంచి ఆశించిన మద్దతు రాలేదని, 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికలు ప్రధానికి వివరిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేందప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పార్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్‌లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్రానికి స్పష్టమైన విధానం లేదన్నారు. జెమిని సర్కస్ లా బీజేపీ ఎన్నికల విధానం ఉంటుందని ఎద్దేవా చేశారు. అనుభవరాహిత్యం, అహంకారం వల్లనే దేశాన్నిసంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేరళంలో 3 సీట్లు, తమిళనాడులో ఒక సీటు మాత్రమే బీజేపీ గెలుచుకుందని ప్రస్తావించారు. ఏ రాష్ట్రంలో గెలవాలంటే అక్కడ ఎస్ఐఆర్‌ను ప్రయోగిస్తున్నారని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రాలేదని.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి ఏమిటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రెండు సీట్లతో ప్రారంభమైందని..అక్కడికే వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్‌ను మోదీ విమర్శిస్తే తనను విమర్శించినట్లేనని అన్నారు.

# బండి కుమారుడి కేసు పై సిఎం సీరియస్

-మొదటిపేజీ తరువాయి

కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని డీజీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బండి భగీరథ్‌పై ఈనెల 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఫిర్యాదు వచ్చింది. తనను భగీరథ్ వేధిస్తున్నారని, పోక్సో కింద కేసు నమోదు చేయాలని ఓ మైనర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు భగీరథ్‌పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయనట్లు తెలుస్తోంది. ఈ అంశం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి కుమారుడిని ప్రభుత్వమే కాపాడుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి కేసులో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కేసును సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసు సున్నితమైనది కావడంతో దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణ లో కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. బాధితురాలు బాలిక కావడం, ఈ కేసులో ఉన్న ఆరోపణల తీవ్రత దృష్ట్యా విచారణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సిట్ బృందం ఇప్పటికే కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిని ప్రారంభించినట్లు సమాచారం. పోలీసులు బాలిక స్టేట్మెంట్‌ను చట్టపరమైన నిబంధనల ప్రకారం రికార్డ్ చేశారు. ఈ ప్రకటన ఆధారంగా మరిన్ని అంశాలను వెలికి తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, డిజిటల్ ఆధారాలు కూడా పరిశీలించే అవకాశముంది. ఈ ఘటనపై హైదరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేశారు. బాలిక ఫిర్యాదు, ప్రాథమిక ఆధారాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. పోలీసులు పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాలికకు సంబంధించిన కేసు కావడంతో చట్టపరమైన పక్రియలను అత్యంత జాగ్రత్తగా అమలు చేస్తున్నారు.

# మోర్తాడ్‌లో రైతుల రహదారి ధర్నా

-మొదటిపేజీ తరువాయి

మూడు రోజులుగా పలు కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించానని, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకరావడానికి రైతు నిరసన, ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించి కేంద్రాలు తెరిచే సరికి 15 రోజులు, గన్నీ బ్యాగులు వచ్చేసరికి వారం, కాంటా పెట్టేసరికి మరో వారం అన్నట్లుగా 20 రోజుల పాటు కావాలనే జాప్యం చేసిందని ఆరోపించారు. మద్దతు ధర రూ.2,390 ఉండగా ప్రభుత్వ జాప్యం భరించలేక రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యక్తులకు రూ.1,750 నుంచి రూ. 1900లకే అమ్ముకుంటున్నారని, దీంతో ఎకరాకు సుమారు రూ.15వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్‌మిల్లర్లు ప్రభుత్వాన్ని శాసిస్తున్నారని, తరుగు పేరుతో 40కిలోలకు 5కిలోల అదనపు వడ్లు క్వింటాలుకు 12.5కిలోలు దోచుకుంటు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఇది కేవలం 1.5 కిలోలు మాత్రమే ఉండేదని గుర్తు చేశారు.రైతుల సమస్యలపై మాట్లాడేందుకు కలెక్టర్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడంలేదని, కనీసం స్పందించే తీరిక కూడా లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది ప్రభుత్వ పాలసీలో భాగమేనని పేర్కొన్నారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని, రవాణాకు లారీలను పెంచాలని, గన్నీ బ్యాగుల కొరత తీర్చాలని, తరుగును తగ్గించి,పాత పద్ధతిలోనే వడ్లు సేకరించాలని, దొడ్డు రకానికి గ్రేడ్ –1 రేటుతో పాటు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

-మొదటిపేజీ తరువాయి


తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సమస్యల పరిష్కారంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు.

## కాజా టోల్‌గేట్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ వైపు వెళ్లే వాహనాలు హైల్యాండ్ ఫ్లై ఓవర్ కింద ఉన్న రెండు లైన్ల సర్వీస్ రోడ్, యూటర్న్ ద్వారా వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడం, లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో తెలుగుదేశం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. పల్నాడు అభివృద్ధికి సంబంధించి కీలక రైల్వే ప్రాజెక్టులపై మాట్లాడారు. పిడుగురాళ్ల – సావల్యపురం నుంచి రామాయపట్నం పోర్టుకు రైల్వేలైన్ నిర్మించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రామాయపట్నం పోర్టు కనెక్టివిటీతో పల్నాడులో పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో సికింద్రాబాద్ – తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నిలపాలని విజ్ఞపి చేశారు. లింగంపల్లి –విజయవాడ ఎక్స్‌ప్రెస్ (12796) హాల్టింగ్ కోసం కేంద్రమంత్రికి ఎంపీ వినతిపత్రం అందజేశారు. విజయవాడ – బెంగళూరు మధ్య కొత్తగా వందేభారత్ రైలును ప్రారంభించాలని కోరారు. విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, వ్యాపారుల సౌకర్యార్థం హైస్పీడ్ కనెక్టివిటీ అవసరమని తెలిపారు. పిడుగురాళ్ల జంక్షన్‌ను రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ కొత్త రైల్వే లైన్ తీసుకురావాలని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసర శస్త్ర చికిత్సలు చేయొద్దు





**-సాధారణ ప్రసవాలు జరిగే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలి**
**-ఆస్పత్రులు నిర్వహించేందుకు ప్రభుత్వం**
**-నుండి అవసరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలి**
**-డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.లక్ష్మీ నర్సింగ్ హోమ్ ఆసుపత్రుల్లో ప్రసవాలు, శస్త్ర చికిత్సలపై విచారణ చేపట్టి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా శస్త్ర చికిత్సలు నిర్వహించవద్దని వైద్య సిబ్బందికి సూచించారు. సాధారణ ప్రసవాలు జరిగే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆసుపత్రులలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, తప్పుగా నమోదు చేస్తే చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రులు నిర్వహించేందుకు ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, వైద్య రంగంలో పారదర్శకత, బాధ్యతాయుత సేవలు అవసరమని డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి పి యం ఓ సంతోష్ కుమార్, వెల్దుర్తి మండల వైద్యాధికారి శిరీష, కృష్ణవేణి, శోభ, శ్రీనివాస్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీణవంక లో వైభవంగా సాగిన ఇరుముడి పూజా కార్యక్రమం

**-శ్రీరామ నామంతో దద్దరిల్లిన హనుమాన్ దేవాలయం..**
**-కొండగట్టుకు మాలవిరమణకు వెళ్లిన హనుమాన్ స్వాములు..**

వీణవంక ప్రతినిధి, మే 11 ( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండల కేంద్రంలో హనుమాన్ స్వాములు సోమవారం ఉదయం ఇరుముడి పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు సతీష్ కుమార ఆచార్య ఆధ్వర్యంలోవైభవంగా సాగింది.21 రోజులు పూజలు అందుకున్న హనుమాన్ పీఠం, కలశం వేల వెయ్యగా 3,116 రూపాయలు అత్యధికంగా పాట పాడి పుట్ట మహేష్ స్వామి దక్కించుకున్నాడు. వీణవంక మండల కేంద్రంలోని బీరన్న కుటీరానికి చెందిన 39 మంది స్వాములు, పెద్దమ్మ తల్లి దేవాలయ కుటీర స్వాములు, మిగతా గ్రామంలోని స్వాములు సామూహికంగా వందమందికై పైగా హనుమాన్ స్వాములు ఇరుముడుల పూజా కార్యక్రమాన్ని సోమవారం పండుగావలే ఘనంగా జరుపుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, వారి కుటుంబ సభ్యులు భక్తి భావనతో, ఆధ్యాత్మిక చింతన తో హనుమాన్ స్వాముల ఇరుముడిని కట్టుకుని, నెత్తిన పెట్టుకొని, హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ, శ్రీరామ నామాన్ని, హనుమాన్ నామాన్ని స్మరిస్తూ, హనుమాన్ ఆలయం శ్రీరామ భజన పాటలతో దద్దరిల్లింది.హనుమాన్ స్వాములు 21 రోజులు, 11 రోజులు మాల ధారణతో దీక్ష స్వీకరించి, గురుస్వాముల సూచనలు సలహాలు స్వీకరిస్తూ, ఉదయం,సాయంత్రం స్నానమాచరిస్తూ, గణపతి, నవగ్రహ, హనుమాన్ చాలీసాని పఠిస్తూ, ఉదయం, సాయంత్రంజప సమయంలో శ్రీరామ దూతాయ నమః అనే మంత్రాన్ని, జపమాలతో 108 సార్లు స్మరిస్తూ, టెంకాయలు కొట్టి, స్వామివారికి షష్టాంగ నమస్కారం చేస్తూ,కర్పూర హారతులతో స్వామివారికి హారతి పాట పాడుతూ, తీర్థాన్ని స్వీకరిస్తూ, మధ్యాహ్న సమయంలో భిక్ష స్వీకరిస్తూ, నిత్యం శ్రీరామ నామాన్ని జపిస్తూ, ఉదయం సాయంత్రం వేళలో అల్పాహారాన్ని భుజిస్తూ, నిత్యం హనుమాన్ సేవలో ఉంటూ, గ్రహదోషాల నివారణకు హనుమాన్ కి చందనంతో అభిషేకం చేస్తూ, తమలపాకుల దండ, జిల్లేడు పూలదండను సమర్పిస్తూ, కోరిన కోరికలు తీర్చాలని, ఆంజనేయ స్వామికి టెంకాయ కొడుతూ మొక్కులు చెల్లించుకుని, మాల విరమణ కై సామూహికంగా భద్రాచలం, కొండగట్టు, ఇల్లందకుంట, తీర్థయాత్రలకు సంతోష సంబరాలతో హనుమాన్ స్వాములు బయలుదేరి వెళ్లారు.

# ప్రజావాణి దరఖాస్తుల తక్షణం పరిష్కరించాలి

కామారెడ్డి, మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి సందర్భంగా కామారెడ్డికలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, విద్యుత్, భూ సమస్యలు, మహిళా సమైక్య భవనం ఏర్పాటు, పరిశీలించి రాజాంపేట మండలం ఆర్గొండ గ్రామానికి చెందిన బంటు శ్యామయ్య తనకు రేకుల షెడ్డు, బర్రెల కొట్టం నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని, తదితర అర్జీలను పరిశీలించి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరుష్కరించాలని, తహసీల్దార్ లు ఆయా మండలాలకు సంబందించిన దరఖాస్తులను పరిశీలించి అర్జీదారుని సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు.ప్రజావాణి లో



ఆర్డీవో గిరి, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పక్కనే ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లు.. కుటుంబం ప్రాణభయంతో జీవనం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ముష్కం విజయ్ గౌడ్ కుటుంబం గత 15 ఏళ్లుగా ఇంటి పక్కనే ఉన్న 200 కె.వి.ఏ సామర్థ్యం గల డబుల్ ట్రాన్స్‌ఫార్మర్ డి.పి. కారణంగా ప్రాణభయంతో జీవిస్తోంది. ఇంటికి కేవలం గజం దూరంలో, స్లాబ్‌కు జానెడు దూరంలో ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్లు ఎప్పుడైనా ప్రమాదానికి దారితీసే పరిస్థితి నెలకొంది.గల్ఫ్ దేశంలో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న విజయ్ గౌడ్, తన భార్యా పిల్లల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ యూత్ జనరల్ సెక్రటరీ మారుపాక హరీష్ తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. వర్షాకాలంలో స్పార్కింగ్, విద్యుత్ లోపాల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని, ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం వల్ల ప్రయోజనం ఉండదని హరీష్ అన్నారు. వెంటనే స్పందించిన ఆయన ఎన్‌డీపీసీఎల్ ఎల్లారెడ్డిపేట ఏ.ఈ, ఏ.డి.ఈలతో మాట్లాడి వినతిపత్రం అందజేశారు. ఇంటి పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే సురక్షిత ప్రదేశానికి



తరలించి కుటుంబానికి రక్షణ కల్పించాలని అధికారులను మారుపాక హరీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ యూత్ చీఫ్ సెక్రటరీ మిదిదొడ్డి అనిల్, సెక్రటరీ మారుపాక అజయ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే పేదల సొంతింటి కల సహకారం

**-మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి**



ముథోల్:మే11(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదల సొంత ఇంటి కలసహకారమవుతుందని ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి అన్నారు.సోమవారంమండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో మోడం అనిత- గంగాధర్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులు గృహప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. లబ్ధిదారు లను శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు బెజ్జంకి సాయ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంతో దివ్యాంగ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**-వీణవంక సర్పంచ్ దాసారపు సరోజన- రాజేంద్రప్రసాద్..**

వీణవంక ప్రతినిధి, మే 11 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో సోమవారం భవిత కేంద్రాన్ని గ్రామ సర్పంచ్, మండల అధికారులు కలిసి టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భవిత కేంద్రం దివ్యాంగ విద్యార్థుల పాలిట వరప్రసాదమని, బంగారు భవిష్యత్తు ఉందని,మండలంలో 26 మంది విద్యార్థులు భవిత కేంద్రం ద్వారా విద్యను అభ్యసిస్తున్నారని, భవిత కేంద్రంలో ప్రతిరోజు రెండు గంటలు డాక్టర్ పర్యవేక్షణలో ఫిజియోథెరపీ ఉంటుందని, స్పీచ్ తెరపి, కదలికల ద్వారా,సైగల ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఆటపాటలతో కూడిన విద్య,విద్యార్థుల మానసిక పరిణతిని బట్టి బోధన జరుగుతుందని, శరీరక, మానసిక పరిపక్వతతో అభ్యాసనం జరుగుతుందని, విద్యార్థులకు కావలసిన టీచింగ్ పరికరాలు, అధునాతన పద్ధతులతో దివ్యాంగులకు విద్య బోధన జరుగుతుందని, భవిత కేంద్రానికి ఇద్దరు టీచర్లు ఇన్స్ట్రక్టర్లు గా ఉన్నారని, మండల కేంద్రంలో అందుబాటులో ఉంటుందని, దివ్యాంగ విద్యార్థులు అవిటితనాన్ని జయించి, అందనంత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన- రాజేంద్రప్రసాద్ తో పాటుగా మండల తహసీల్దార్ రాజమల్లు, ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ శోభారాణి, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం అశోక్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సంతోషా రాణి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, రూపాలేఖ, భవిత కేంద్రం టీచర్లు శ్రీనివాస్,రాజ్ కుమార్, దివ్యంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అవగాహన



చండూర్ తెలంగాణ పత్రిక మే 11

చండూరు మున్సిపాలిటీలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా డిగ్రీ కళాశాల స్థాయిలో మే 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఘన్ శ్యామ్ కళాశాలల వారోత్సవ బ్రోచర్ ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రణాళికలో భాగంగా అధ్యాపకుల సమావేశం, అవగాహన కార్యక్రమం, యోగ, అభ్యాసన తరగతులు, గ్రంథాలయ పుస్తక వివరణ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై అవగాహన కార్యక్రమం ఏడు రోజుల ప్రణాళికలు ఉంటుందని తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో చండూరు విద్యాధికారి వి సుధాకర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు బాలసైదులు, జ్యోతి, పద్మజ, వెంకన్న, పాల్గొన్నారు.

## భవిష్యత్తులో సుస్థిర వ్యవసాయం కోసం సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలి

-సమతుల్య పోషకాల వినియోగంపై దృష్టి పెట్టాలి

-శాస్త్రవేత్తలు. కార్తీక్ ,మహేష్



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం మెదక్ జిల్లా యెల్దుర్తి మండలం ఎదులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. డి. కార్తిక్, డా. మహేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఉత్తమ్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. డి. కార్తిక్, డా. మహేష్ మాట్లాడుతూ రైతులు పంటలలో సమతుల్య ఎరువుల వినియోగాన్ని పాటించాలని సూచించారు. విశ్వవిద్యాలయం సిఫారసు చేసిన విత్తన రకాలనే వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. అధికంగా యూరియా వినియోగించడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, కాబట్టి సమతుల్య పోషకాల వినియోగంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. పంటల వ్యవిధీకరణ ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలను సాగు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో సుస్థిర వ్యవసాయం కోసం సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మళ్లాల్సిన అవసరం ఉందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలను శాస్త్రవేత్తలకు వివరించి పలు సూచనలు, సలహాలు పొందారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

ముధోల్: 11మే(తెలంగాణ పత్రిక)



రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని పీఏసీఎస్ చైర్మన్ అంబేకర్ సాయి రాం అన్నారు. ఇటీవలే నూతనంగా ముధోల్ పీఎసిఎస్ చైర్మన్ గా బాధ్య తలు చేపట్టారు. సోమవారం పీఎసి ఎస్ కార్యాలయంలో మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారె డ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అలాగే సబ్సిడీపై వచ్చే పరికరాలు, ఎరువులు, తదితర పథకాల గురించి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ సీఈవో భూమయ్య, అష్ట,బ్రాహ్మణగావ్ సర్పంచ్ లు రావుల లావణ్య శ్రీనివాస్,మౌనిక మహేందర్ రెడ్డి,నాయకులు మైసా జీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో రేపు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక



బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రేపు ఉదయం 10 గంటలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో పాటు రైతు భీమా ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ డీసీసీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం హాజరవుతారని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తమ గ్రామాల నుంచి లబ్ధిదారులతో కలిసి తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లాలోఫార్మర్ రిజిస్ట్రీలో 67.65 శాతం నమోదు పూర్తి





కామారెడ్డి, మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పురోగతిపై కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో సమీక్ష నిర్వహించారు. రైతుల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 3,12,939 పీపీబీలు ఉండగా, ఇప్పటివరకు 2,11,691 మంది రైతుల నమోదులు పూర్తయ్యాయని, దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం 67.65 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలిన రైతుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హత రైతు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియ నిర్వహించాలని, అవసరమైన సహాయం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అనంతరం జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి తహసీల్దార్లు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా పనులు నిరంతరం కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఇంటి పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జూన్ 2 నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# అత్యాచారం కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

-బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్

హుజురాబాద్ / వీణవంక మే 11 ( తెలంగాణ పత్రిక).



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి, మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టే చేసి, అనంతరం సెక్షన్లు మార్చి కేసును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. రెండేళ్లుగా బాధితురాలు వేధింపులు ఎదుర్కొంటు న్నప్పటికీ ఇప్పటివరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి "ఎవరైనా నేరం చేస్తే, ప్రముఖుల కుటుంబ సభ్యులైనా కఠిన చర్యలు తీసుకుంటాం" అని చెప్పారని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు కేంద్రమంత్రి తనయుడి పేరు బయటకు రావడంతో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. రైతుల పక్షాన కేటీఆర్ నిర్వహించిన సదస్సులో బీఆర్ఎస్ నాయకులపై వెంటనే నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టిన పోలీసులు, ఈ కేసులో మాత్రం నిందితుడిపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నిందితుడిని శిక్షించాలని చెబుతుంటే, తెలంగాణలో మాత్రం బీజేపీ నాయకులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. బీజేపీ నాయకుల అరాచకాలకు రాష్ట్ర ప్రభుత్వం కవచంగా మారిందని మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశం హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో నిర్వహించగా పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, సర్పంచులు దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, మ్యాడగోని తిరుపతి, రామిడి సంపత్ రెడ్డి,బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ,మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా. )

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యా భివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జయరాజ్ పాల్వంచ తాసిల్దార్ జనార్ధన్. డిఎల్పిఓ శ్రీనివాస్. ప్రిన్సిపల్ మహిషా. సుకన్య సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

-జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 11



జగిత్యాల జిల్లా కేంద్రంలో, పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు, ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండే సమ్మర్ క్యాంప్ లు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం వల్ల బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు విద్యార్థులు అందరూ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో ఏర్పాటు చేసిన అబాకస్, బాక్సింగ్, కాలిగ్రఫీ, ఆటలు, డాన్స్ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, ఎండాకాలం విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సమ్మర్ క్యాంపు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చంద్రకళ, మున్సిపల్ కమిషనర్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ సుజాత, పాఠశాల ప్రధానో పాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆనందరావు,తపస్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు పరిష్కారం చూపాలి





**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ప్రజావాణికి 165 దరఖాస్తుల రాక**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక

ప్రజావాణి అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 165 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన సిబ్బందికి ప్రజలు సహకరించాలి: జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్





**-జనగణనలో భాగంగా నేటి నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన**

**-ఇండ్ల గణన మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక

జనగణన 2027 మొదటి దశలో భాగంగా నేటి నుండి జూన్ 9 వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ చేసే సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు. జనగణన మొదటి దశలో భాగంగా సిరిసిల్ల పట్టణం లోని సుభాష్ నగర్ లో ఎన్యూమరేటర్లు ఇండ్ల గణన కోసం చేస్తున్న మ్యాపింగ్ ప్రక్రియను సోమవారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, గణాంకాల రూపకల్పనకు సమగ్ర, ఖచ్చితమైన వివరాలను ప్రజలు అందించి జనగణన సిబ్బందికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈరోజు నుండి 3 రోజుల పాటు ఇండ్ల గణన కోసం బ్లాక్ వారీగా మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, తదనంతరం ప్రతీ ఇంటి నుండి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 173 మంది సూపర్ వైజర్లు, 1025 మంది ఎన్యూమరేటర్లకు శిక్షణ అందించామని, ఎన్యూమరేటర్లకు ఫోటో, క్యూ ఆర్ కోడ్ తో కలిగిన గుర్తింపు కార్డులు అందించడం జరిగిందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. వారు అడిగే 33 రకాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పి సహకరించాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎన్యూమరేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. పరిశీలనలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి, మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.

# జనగణన కార్యకలాపాలకు కంప్యూటర్, ప్రింటర్ల అందజేత





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక

జనగణన -- 2027 భాగంగా కార్యకలాపాలను అంతరాయం కలగకుండా నిర్వహించేందుకు జనగణన ఛార్జ్ అధికారులకు కంప్యూటర్, ప్రింటర్లను జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపా లిటీలతో పాటు జిల్లాలోని మండలాల ఛార్జ్ అధికారులకు అందజేశామని తెలిపారు. జనగణన ప్రక్రియను సమగ్రంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు, సమాచార సేకరణ, నివేదికల తయారీ వేగవంతంగా చేసేందుకు కంప్యూటర్లు, ప్రింటర్లు ఉపయోగపడతాయని అన్నారు. అధికారులకు అందజేసిన పరికరాలను సమర్థవంతంగా వినియోగించి, క్షేత్ర స్థాయిలో సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి, ఎస్ఓ సంపత్, ఛార్జ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మందలించినందుకు ఉరి వేసుకుని మృతి చెందిన యువకుడు

ఓదెల /తెలంగాణ పత్రిక (మే 11)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోత్కపల్లి. గ్రామంలోని జంగా రాజు 29. సంవత్సరాలు గత 4 సంవత్సరాలుగా మద్యానికి బానిసై విపరీతంగా మద్యం సేవిస్తూ ఉండేవాడు. మద్యానికి డబ్బులు కావాలని తండ్రి తోటి గొడవకు తిరగడంతో తండ్రి మందలించడంతో ఇంటి నుండి వెళ్లిపోయి. చెట్టుకు ఉరి చేసుకొని చనిపోయిన సంఘటన పోత్కపల్లి చోటుచేసుకుంది స్థానిక ఎస్ఐ దికొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పోత్క పల్లి గ్రామానికి చెందిన జంగరాజు 29. సంవత్సరాలు గత రెండు సంవత్సరాలుగా మధ్యాహ్నం మద్యం సేవిస్తూ ఇంటిలో గొడవ చేసేవాడని ఈరోజు మధ్యాహ్నం డబ్బులు లేవని తండ్రితో గొడవపడి ఇంటి నుండి బయటకు వెళ్లి చెట్టుకి ఉరేసుకొని చనిపోయాడని అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చూసేసరికి మృతి చెందినాడు అని తెలిపారని తండ్రి మల్లయ్య ఇచ్చిన. ఫిర్యాదు మేరకు ఏసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ది కొండ రమేష్ తెలిపారు.



## తానూర్ లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



తానూర్:11మే (తెలంగాణ పత్రిక)

తానూర్ మండలకేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీ ఎస్ఎస్ తానూర్ పాఠశాలలో విద్యార్థుల కోసం ఇండోర్ క్రీడలు మరియు ఆటలపై వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈనెల 25వరకు శిబిరం కొనసాగనుంది. ఈకార్యక్రమానికి మండల విద్యాధికారి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా ఇలాంటి శిబిరాలలో పాల్గొని క్రీడాలు ఆడుతూ మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ కృషి ఉంటే క్రీడాల్లో మంచి భవిష్యత్ సాధించవచ్చు అని అన్నారు. ఈశిబిరానికి పీఈటీ జి.దేవేందర్ శిక్షకునిగా వ్యవరిస్తున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫారుక్,జిపీ కార్యదర్శి షఫిక్, వార్డు సభ్యులు ,ప్రధాన ఉపాధ్యాయులు టి.సాయిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్లూరులో వేసవి తైక్వాండో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎంఈఓ, సర్పంచ్




వీణవంక ప్రతినిధి,మే 11( తెలంగాణ పత్రిక).

జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత తైక్వాండో శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ శోభారాణి, గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ విధానాన్ని పరిశీలించి కోచ్ బావు సంపత్‌నుఅభినందించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం పెంపొందించడంలో తైక్వాండో వంటి క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఎంఈఓ శోభారాణి తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ప్రతిభ కనబరచాలనిసూచించారు. అదేవిధంగా శిక్షణలో పాల్గొంటున్న విద్యార్థులకు ఎంఈఓ శోభారాణి అల్పాహారంగా అరటి పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి క్రీడలపట్ల వారి ఆసక్తిని అభినందించారు. సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామంలోని బాలబాలికలకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కోచ్ బావు సంపత్ విద్యార్థులకు తైక్వాండోలో ప్రాథమిక నైపుణ్యాలతో పాటు స్వీయ రక్షణ పద్ధతులను నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్య నాణ్యమైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



రెబ్బెన మండల ప్రతినిధి మే 11 తెలంగాణ పత్రిక :

తెలంగాణ ప్రభుత్వ విద్యా వారోత్సవాల సందర్భంగా రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో సోమవారం రోజున విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత మరియు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి హాజరయ్యారు. వీరిని గంగాపూర్ సర్పంచ్ వెంకటేశం చారి పూల బొకేతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా అదనపు గదుల నిర్మాణం పాఠశాలలో విద్యార్థినుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న అదనపు గదులకు కలెక్టర్ మరియు ఎమ్మెల్యే కలిసి శంకుస్థాపన చేశారు. విద్యాభివృద్ధి విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సూర్య ప్రకాష్, ఎంపీడీవో, ఎంఈఓ, కేజీబీవీ ఎస్ ఓ మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా మొక్కజొన్న

## కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు

-కాంటాలు పెట్టి కాలయాపన చేస్తున్న జిసిసి కొనుగోలు కేంద్రాల యంత్రాంగం
-అకాల వర్షాలతోటి ఆగమాగం అవుతున్న రైతన్నలు
-చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నత అధికారుల యంత్రాంగం

కొత్తగూడ మండల ప్రతినిధి మే 11. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ని గాంధీనగర్ కు చెందిన గిరిజన ఆపరేటివ్ కార్పొరేషన్ మక్కల కొనుగోలు సెంటర్ లో ఉన్న మక్కలు. రైతులు మక్కలు తీసుకువచ్చి నెల దాటిన, కాంటాలు పెట్టి ఎర్రటి ఎండలో లారీలు రాక ఎదురుచూస్తున్నారు. యాసంగి పంటను చుక్క చుక్క నీరు ఒడిసిపట్టి మొక్కజొన్న పంట పండిస్తే! అమ్మ పోతే అడవి కొనబోతే కొరివి అన్నచందముగా దిగినాతి దినంగా రైతుల పరిస్థితి ఉన్నది. మళ్లీ వర్షాకాలం సీజన్ వస్తున్నా? ఈ సమయంలో ఈదురుగాలులతో, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా! రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల సంబంధిత ప్రభుత్వ అధికారులు, ఉన్నత అధికారులు, రైతుల పక్షాన ఆలోచనలు చేసి యుద్ధ ప్రాతిపదికన కంటాలైన మక్కా జొన్నల బస్తాలను లారీల ద్వారా గోదాములకు తరలించాలని, తద్వారా వెన్ వెంటనే వారి ఖాతాల్లో డబ్బులను జమా చేయాలని, రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి కొత్తగూడ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్, మండల కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ మండల బి ఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తు పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలీ

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మే

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలలనుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ రోజు మొత్తం 67దరఖాస్తులస్వీకరించారు.అందులో భూ భారతి 17 ,పెన్షన్ 10, హౌసింగ్ 6,ఇతర 36 మొత్తం 67 వచ్చిన దరఖాస్తు పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ శ్రీనివాసరావు, డి ఆర్ ఓ అంబదాసు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్య (IFPs/ IDPs) బోధనతో నాణ్యమైన విద్య-భవిష్యత్తుకు నాంది

-డిజిటల్ క్లాస్ రూమ్ బోర్డులను ప్రారంభించిన కలెక్టర్
-కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మే



99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను కలెక్టర్ సందర్శించారు.అనంతరండిజిటల్ క్లాస్ రూమ్ బోర్డులను కలెక్టర్ ప్రారంబించారు.చేగుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ IFPs/ IDPs బోధనతో నాణ్యమైన విద్య-భవిష్యత్తుకు నాంది కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమ్ బోర్డులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థుల కోసం డిజిటల్ విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ IFPs/ IDPsబోధనను ప్రవేశపెడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు .ఈ కార్యక్రమంలోశ్యాంసుందర్, భౌతికశాస్త్ర అధ్యాపకులు ఇంచార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత ,వృక్షశాస్త్ర అధ్యాపకులు అరవింద్ రెడ్డి, రసాయనశాస్త్ర అధ్యాపకులువెంకటేశ్వర్లు అర్థశాస్త్ర అధ్యాపకులుప్రమోద్కుమార్ కంప్యూటర్ అధ్యాపకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపుల నిర్వహణ : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్







-ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు
-సిరిసిల్ల పట్టణం గీతానగర్ పీఎంశ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక

నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నేటి నుండి ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 9 పీఎంశ్రీ పాఠశాలతో పాటు, కేజీబీవీ రుద్రంగి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజువారీగా ఈరోజు నుండి 17 వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈరోజు మౌలిక వసతుల పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సమ్మర్ క్యాంపుల ప్రారంభం, రెండవ రోజు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు రెమిడియల్ తరగతుల ప్రారంభం, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమిడియల్ తరగతుల ముగింపు, మూడవ రోజు పాఠశాల విద్యా కార్యక్రమాలపై సర్పంచ్‌లతో నియోజకవర్గ స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహణ, నాలుగవ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహణ, ఐదవ రోజు పుస్తక పఠనం ప్రాముఖ్యతపై జిల్లా, మండల గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరవ రోజు ఆర్ట్, క్రాఫ్ట్ డ కల్చరల్ డే నిర్వహణ, ఏడవ రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో భాగంగా నాట్యం, సంగీతం, చేతి రాత, చిత్రలేఖనం, కర్రసాము ఆటలు నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతీ రోజు విద్యార్థులకు ఉదయం 8 నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఏ పాఠశాల విద్యార్థులైనా ఇందులో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. విద్యా వారోత్సవాల ముగింపు రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి అత్యుత్తమైన మార్కులను పొందిన విద్యార్థులకు సన్మానం చేసి, నగదు బహుమతి ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు, సదుపాయాలు ఉన్నాయని, ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించే స్థాయిలో డిమాండ్ ఉందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తు న్నామని తెలిపేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలతో ముందుకు రావడానికి చురుకుగా ఉన్న విద్యార్థులను ఇస్రో కు పంపిస్తామని, ఇప్పటికే చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. జీవితంలో విద్యార్థులు చదువుతో పాటు అన్నీ విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అందుకే ఈ సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు నైపుణ్యాలను వెలికితీసేలా ఏదైనా ఒక హాబీ ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా కష్టపడి, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో 589 మార్కులు సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అంకాలపు సిరికి సన్మానం చేసి అభినందించారు. అనంతరం సమ్మర్ క్యాంపు విద్యార్థులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, మండల విద్యాధికారి రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి, ధర్మ పరిరక్షణ కై హిందూ ఏక్తయాత్రను చేపట్టాలి

-బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి..

వీణవంక ప్రతినిధి, మే 11( తెలంగాణ పత్రిక).




హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ మరియు ధార్మిక చైతన్యం కోసం నిర్వహిస్తున్న కరీంనగర్ హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజం ఏకతాటిపైకి వచ్చి ధర్మ రక్షణ కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించేందుకు ఇటువంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.కరీంనగర్‌లో నిర్వహించనున్న హిందూ ఏక్త యాత్రలో వీణవంక మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు మరియు హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,ముత్యల రవీందర్, మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు పర్లపెల్లి స్వామి మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఎల్లా గౌడ్ , మోర్చా అధ్యక్షులు హరికృష్ణ అప్పని కొమురయ్య కొలగూరి రమేష్, దామోదర్,బూత్ అధ్యక్షులు దేవాల్ రెడ్డి, రమణారెడ్డి,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో విద్యను ప్రభుత్వ కళాశాలకు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం







-గూడూరు సర్పంచ్ వాంగుడోత్ సునీత కొమ్మాలు నాయక్

గూడూరు మండల ప్రతినిధి మే 11. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని, ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాలలో ఐడిపిఎస్ డిజిటల్ బోర్డ్, ఐఎఫ్ జి ఎస్ డిజిటల్ ప్యానెల్ నియమించగా అట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిన గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్. కథానంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విద్య వారోత్సవాల్లో భాగంగా, కార్పొరేట్ కాలేజీలలో విద్య కంటే మన ప్రభుత్వ కళాశాల లో మెరుగైన విద్యను అందిస్తున్న తెలంగాణకాంగ్రెస్ ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. తదానంతరం ప్రభుత్వ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో, గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి, గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి మధు నాయుడు, ప్రభుత్వ కళాశాల కరస్పాండెంట్, లెక్చలర్ లు, కళాశాల సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్, షాజహాన్, నాగేల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులైనా గోదాములకు తరలించని మెక్కజొన్న





**-జాతీయ రహదారిపై రైతుల ఆందోళన**
**-నిలిచిన వాహనాలు**

ముధోల్:11మే(తెలంగాణ పత్రిక)

నెల రోజులైనా మక్క పంటను కొనుగోలు చేసి సంచులను గోదాములకు తరలించకపోవడంతో మండలంలోని కారేగాం రైతులు బాసర- బైంసా రహదారిపై సోమవారం ఆందోళనకు దిగారు. మక్కను పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారు. విక్రయించిన మొక్కజొన్నను సంచులను అధికారులు గోదాములకు తరలించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షంతో సంచులు తడిసిపోయాయ్యని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని తీసుకొస్తే వందలా సంచులు కొనుగోలు కేంద్రాల్లో మగ్గుతున్నాయని రైతులు వాపోయారు. తక్షణమే సంచులను వెంటనే గోదాములకు తరలించాలని ఆందోళన విరమించేది లేదని డిమాండ్ చేశారు. దీంతో గంటకు పైగా రాస్తారోకో నిర్వహించడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తన సిబ్బందితో ఆందోళన వద్దకు చేరుకున్నారు. రైతులను సముదాయించారు. తహసిల్దార్ కు, పిఎసిఎస్ సిఈఓ ఆందోళన వద్దకు చేరుకున్నారు. ఈ విషయాన్ని మార్క్ ఫెడ్ డిఎంకు ఫోన్ లో మాట్లాడి రైతులు మాత్రం ఇక్కడ వచ్చేంత వరకు ఆందోళన విరమించేది లేదని పేర్కొన్నారు. రైతులు మాత్రం ఎండలోనే ఆందోళన కొనసాగించారు. ఈ ఆందోళనలో సర్పంచ్ నారయణ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధికారి గైనీ సాయి మోహన్, రైతులు పాల్గొన్నారు. ఈ క్రమంలో రాస్తారోకో వద్దకు తహశీల్దార్ శ్రీలత సంబంధిత అధికారులతో మాట్లాడి, లారీలను పంపిస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ఉల్లాస్ అక్షరాస్యతా అవగాహన కార్యక్రమం





**-కమిషనర్ ఎల్ మల్లేష్**

చండూర్ తెలంగాణ పత్రిక మే 11

మున్సిపల్ ఆఫీస్ పక్కన గల గెస్ట్ నందు మెప్మా అద్వర్యంలో " ఉల్లాస్" అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) కార్యక్రమముపై లకు సి ఆర్ పి (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ) లు శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ పథకం ముఖ్య 15 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి పాఠశాల విద్యను కోల్పోయిన నిరక్షరాస్యులైన వారిని అక్షరాస్యులుగా మారుస్తూ జీవిత నైపుణ్యాలను అందించే పథకం. మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ వాలంటీర్లుగా ఉపాధ్యా యులు, విద్యార్థులు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు మరియు ఇతరులు ఎవరైనా బోధించుటకు గుర్తించాలని తెలియజేయడమైనది. ప్రధానంగా చదవడం, రాయడం, ప్రాథమిక గణితం పై అవగాహన చేయించాలని పేర్కొన్నారు. ఆ తరువాత సెర్ప్ నుండి నియమించబడిన ద్వారా శిక్షణ ఇవ్వటం పుస్తకాలు అందించటం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం గ మెప్మా టీఎంసీ ఎన్. సరిత సి అర్ పి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ లు పాల్గొనడం జరిగింది

# రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలి





**-కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయి**
**-రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు**
**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మే

రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తకుండా మిల్లర్లు సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కొల్చారం మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, గన్ని బ్యాగ్ లు సరిపడా పంపిస్తున్నారా లేదా? కేంద్రాలకు కేటాయించిన లారీలు వస్తున్నాయా? లేదా? అలాగే నమోదు అయిన ఓపీఎంఎస్ వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 13 లారీల ధాన్యం ఈ సెంటర్ నుండి సత్య సాయి రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని ఈ సెంటర్లో హమాలీల కొరత లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి మండల టాపర్ కు రవీంద్ర భారతీ లో సన్మానం

పాపన్నపేట, ప్రతినిధి మే 11:(తెలంగాణ పత్రిక)






హైదరాబాదులో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే ప్రతిభా పురస్కారానికి చికోడ్ లింగయ్య పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి వెల్లడించారు , ఇందులో భాగంగా సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థి హర్షవర్ధన్ రెడ్డిని ప్రముఖులు సన్మానించారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో హర్షవర్ధన్ రెడ్డి పాపన్నపేట మండల్ టాపర్ గా నిలిచాడు, అయితే రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సోమవారం రవీంద్రభారతిలో సన్మానం నిర్వహించినట్లు పాఠశాల గజిటెడ్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి వివరించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణ

**-కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా వెల్దుర్తిలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు పంపిణీ చేసిన IFP, IDP ప్యానెల్‌ను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఆదర్శ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ మే 13 నుంచి 19 వరకు కళాశాలలో సప్లిమెంటరీ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి హాజరై పరీక్షలను సక్రమంగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి 'అక్షయ' హస్తం పదో తరగతి మిత్రుల అపూర్వ మానవత్వం!



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 11:

స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం, సరదాగా గడపడమే కాదు.. కష్ట కాలంలో తోడు నిలవడమని ఏటూరునాగారం ఎస్ఎస్సీ 2003 బ్యాచ్ విద్యార్థులు నిరూపించారు. అకాల మరణం చెందిన తమ తోటి మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి వీరంతా ఏకమై, మానవత్వాన్ని చాటుకున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన పనేం సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. సోమవారం సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ స్నేహితుడికి నివాళులర్పించేందుకు వచ్చిన 2003 బ్యాచ్ మిత్రులు, ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయారు. సత్యనారాయణ ఆర్థిక స్థితిగతులను మరియు ఆయన చిన్నారి కూతురి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న మిత్రబృందం, తమ వంతుగా తక్షణమే సహాయం చేయాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా కుటుంబ అవసరాల కోసం రూ. 5,000/- నగదును అందజేశారు. కేవలం తక్షణ సహాయంతోనే ఆగిపోకుండా, ఆ చిన్నారి చదువుకు, భవిష్యత్తుకు ఆసరాగా నిలవాలనే ఉద్దేశంతో ఆమె పేరు మీద పోస్టాఫీసులో రూ. 25,000/- ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఆ బాండ్ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు మాట్లాడుతూ.. తమ స్నేహితుడు సత్యనారాయణ మరణం తీరని లోటని, ఆయన కుటుంబానికి తామంతా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చదువుకున్న రోజుల్లో ఉన్న అదే స్నేహ భావాన్ని నేటికీ కొనసాగిస్తూ, ఒక మంచి ఆశయం కోసం ముందుకు రావడం పట్ల స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2003 బ్యాచ్ మిత్రుల ఈ ఉదార స్వభావాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి ::జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు






**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 11:**

ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, డివిజనల్ స్థాయి ప్రజావాణిలో ఆర్డీఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 11, పెన్షన్లకు 20, ఉపాధి కల్పన 01, ఇతర శాఖలకు సంబంధించినవి 13, డివిజనల్ స్థాయిలో భూ సమస్యలకు సంబంధించి 21, సీనియర్ సిటిజన్ 01 దరఖాస్తులు అందాయి. ప్రజల సమస్యల దరఖాస్తులను నేరుగా జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. డివిజన్ స్థాయిలో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే తాసిల్దార్లకు ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించిన వారు తమ దరఖాస్తు స్థితిగతులను అధికారులు అందించిన రసీదు ద్వారా ఆన్లైన్ లో పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు అధికారులు ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటి స్థితిగతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ అడ్మిషన్ పోస్టర్ ను ఆవిష్కరించిన

**-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**-ఎడ్యుకేషన్ వీక్‌ను ఘనంగా నిర్వహించాలి.**



**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 11:**

ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ అడ్మిషన్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆవిష్కరించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఎడ్యుకేషన్ వీక్ లో భాగంగా ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ అడ్మిషన్ పోస్టర్‌ను తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలిలో భాగంగా ఈ నెల ల11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఎడ్యుకేషన్ వీక్‌ను ఘనంగా నిర్వహించాలని,కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని సూచించారు. ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలను ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. మొదటి రోజు ప్రారంభ సమావేశంతో పాటు అడ్మిషన్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కళాశాల వివిధ విద్యా సంస్థలతో చేసుకున్న ఎంఓయూలను ప్రదర్శించారు. వారం రోజులపాటు ప్రతిరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. పీజీ ఎంట్రన్స్ కోచింగ్, యోగా క్లాసులు, లైబ్రరీ డే, పుస్తక ప్రదర్శన, పేరెంట్-టీచర్ మీటింగ్, పూర్వ విద్యార్థుల మీటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవగాహన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కళాశాలలో అప్రెంటిషిప్‌కు ప్రాధాన్యత ఇచ్చే http://B.Com (BFSI) కోర్సును ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. మొదటి రెండేళ్లు కళాశాలలో విద్యతో పాటు పారిశ్రామికవేత్తల ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తారు. ఫైనల్ ఇయర్‌లో వివిధ సంస్థల్లో నెలకు కనీసం రూ. 7,000 స్టైఫండ్‌తో అప్రెంటిషిప్ ఉంటుంది. కోర్సు పూర్తయిన తర్వాత వివిధ ఆర్థిక సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. బాలయ్య, దోస్త్ కన్వీనర్ డాక్టర్ జై శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వపు పరిమళాలు వెదజల్లిన సేవా కార్యక్రమం

**-బాధిత మహిళకు రూ.38 వేల ఆర్థిక సాయం**

**-పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ**

**కొత్తగూడెం ఆర్ సి మే 11(తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలో రామవరం పరిరక్షణ కమిటీ, జానీ మియా రక్తదాన సమాచార సహాయక కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో "మానవత్వపు పరిమళాలు" పేరిట సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముస్తఫా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాగయ్యగడ్డకు చెందిన వేల్పుల లక్ష్మికి సంస్థ ప్రతినిధులు, దాతల సహకారంతో రూ.38 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు రామవరం పరిరక్షణ కమిటీ 2010 సంవత్సరం నుంచి ప్రాంత అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందనితెలిపారు. ప్రజలను భాగస్వాములుగా చేసుకుంటూ 2014లో ప్రారంభించిన ఉత్తర ఉద్యమం ఫలితంగానే నేడు జిల్లాస్థాయి, కేంద్ర స్థాయి కార్యాలయాలు ఈ ప్రాంతంలో ఏర్పడినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రాంత అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామని, ప్రజలు సహకరించాలని కోరారు.



మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని జంజర్ల కృష్ణ పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అతిథులుగా హాజరైన పలువురు వక్తలు పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని సత్కరించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ సుధాకర్ రాజు, 17వ డివిజన్ నాయకుడు ఎరవెల్లి శంకర్, 18వ డివిజన్ కార్పొరేటర్ హిమశ్రీ, రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు కంచర్ల జములయ్య, అభ్యుదయ రచయిత తూముల శీను, ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్, పర్యావరణ ప్రేమికుడు మొక్కల వెంకటయ్య, వర్తక సంఘ సభ్యులు జాకీర్ హుస్సేన్, కొయ్యడ వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ మండల రాజు, ఎల్ఐసీ గౌస్, జమాతే ఇస్లామి హింద్ మహిళా అధ్యక్షురాలు పర్వీన్ ముస్తఫా, బి. పురుషోత్తం, పరిరక్షణ కమిటీ కార్యదర్శి యశ్వంత్, ఎన్. కృష్ణ, బాబు ఖాన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకం

**-జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులు కావాలి**

**-పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి . రాందాస్ చౌరస్తా వరకు మారథాన్ వాక్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించిన కలెక్టర్**

**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మే**

జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి మారథాన్ వాక్ కార్యక్రమాన్ని పాల్గొని ఇంటింటి సందర్శనతో అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జనగణన ట్యాబ్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత భారతదేశంలో జనగణన చేయడం జరుగుతుందని, 2021లో జనగణన జరగాల్సింది ఉంది కానీ కోవిడ్ కారణంగా జరగలేదని, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేస్తున్న జనగణన ఇది 16వసారి, మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇది మొదటి జనగణన అని, మొదటి సారి డిజిటల్ విధానంలో ఈ






జనగణన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.స్వీయగణన అనే విధానం తొలిసారి ప్రవేశపెట్టి జనగణన ప్రక్రియలో నూతన అధ్యాయానికి నాంది పలకడం జరిగిందని పేర్కొన్నారు. మీ కుటుంబ వివరాలను స్వయంగా మీరే నమోదు చేసుకునే చేసుకునే అవకాశం స్వీయ గణన ద్వారా కల్పించారని, ఇందులో 34 ప్రశ్నలు ఉన్నాయని, కేవలం ఐదు నిమిషాల్లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. సోమవారం నుండి జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందని వెల్లడించారు. వారికి ప్రత్యేక ఐడీ కార్డులు కూడా జారీ చేశామని, ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించాలని కోరారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. జనగణనలో పాల్గొనే సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డుల మీద క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీఎఫ్ఓ జోజి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు క్రీడాభిమానులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**

**-తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 11:**

ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్






మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, ఎలక్షన్ సూపరింటెండెంట్ ఎండి సలీం, డిప్యూటీ తహసిల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ.టి.డి.ఏ ఏటూరునాగారం





తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 11:

ఐటిడిఎ గిరిజన సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరీతగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకి ప్రాజెక్ట్ అధికారి .లెనిన్ వత్సల్ టోప్పో ఐ.ఏ.ఎస్. ఐ.టి.డి.ఏ ఏటూరు నాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (23) దరఖాస్తులు ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ ఏటూరునాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో.జి.ప్రతాప్ ఎస్డీసీ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం.. డి.జనార్ధన్ డిప్యూటి డైరెక్టర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం, .ఎమ్. రాజ్ కుమార్ పరిపాలన అధికారి ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం. శ్రీ.ఎమ్.సురేష్ బాబు ఎస్.వో. (వో.డి) ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం, కే.క్రాంతి కుమార్ డిప్యూటి డి.ఎం. హెచ్.వో.ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం.. వి.శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం. ఏ.కిషోర్ జియాలజిస్ట్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం జెగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఏటూరునాగారం, మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ వికాసానికి వేసవి శిక్షణ శిబిరం





-విద్యార్థుల సుజనాత్మకతను వెలికి తీసి వారి ప్రతిభను అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో వేసవి శిక్షణ శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు

-ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసి, వారి ప్రతిభను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వేసవి శిక్షణ శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అదర్శ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రార్థన గీతంతో ప్రారంభమైన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలతో పాటు కళలు, క్రీడలు, విజ్ఞానశక్తి, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వేసవి శిబిరంలో చిత్రలేఖనం, యోగా, క్రీడలు, సంగీతం, నృత్యం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, శిక్షకులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సృజనాత్మకత, సహకార భావన పెంపొందించే వేదికగా ఈ శిబిరం నిలవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, ఖదీర్, విజయ్ మోహన్, అమూల్య, అర్చన, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన, సీఆర్పీ రాజు, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, సాబెర్ తదితరులు పాల్గొన్నారు.

# జల సంచాయ్ జన్ బాగిదారి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన.... ఎమ్మెల్యే బిఎల్ఆర్




-జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నల్గొండ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ ప్రతినిధి//మే 11:(తెలంగాణ పత్రిక):-

జల సంచాయ్ – జన్ భాగీదారి జె ఎస్ జే బి ప్రచార కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డి ఆర్ డి ఏ, వై.శేఖర్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ లతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది మరియు వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో రోజురోజుకీ భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఇట్టి భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని అన్నారు. సహజ వనరులైన నీరు భూమి గాలిని కాపాడుకొని రాబోయే తరాలకి మంచి నీటిని అందించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉన్నది. ఈ పథకంలో ఉన్నటువంటి అన్ని రకాల పనులను ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరంలో మన జిల్లా జాతీయస్థాయిలో అవార్డు సాధించడం జరిగింది అని ఇట్టి అవార్డును గౌరవనీయులైన భారత రాష్ట్రపతి చేత కలెక్టర్ అందుకోవడం జరిగింది అని అన్నారు. ఈ సంవత్సరం కూడా మనం జాతీయస్థాయిలో అవార్డు పొందాలని. ఇట్టి కార్యక్రమానికి సంబంధించి కేటగిరి 1కింద మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, రూఫ్ టాప్ స్ట్రక్చర్స్, పాత బావులలో పూడికతీత, కేటగిరి 2 కింద సమతల కందకాలు (సీసీటీ), ఖండిత కందకాలు ఎస్ జి టి, మట్టి కట్టలు, లూజ్ బౌలర్ స్ట్రక్చర్స్ ఆర్ ఎఫ్ డి, చెక్ డ్యాములు పూడికతీత మరియు నిర్మాణం, చెక్ వాళు పూడికతీత మరియు నిర్మాణం, ఊట కుంట, ఫారం పాంట్స్, చాపల కుంట, చెరువులో పూడికతీత ఇలాంటి పనులను ఉపయోగించుకొని మరియు నిర్మించుకొని గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాలను పెంపొందించి రాబోయే తరాలకు మంచి నీటిని మరియు పంటలు పండడానికి అవసరమైన నీటిని పెంపొందించాలని కోరడం జరిగింది. సాంస్కృతిక సారధి నల్గొండ జిల్లా మల్లికా, శ్రీనివాస్ బృందం ద్వారా మిర్యాలగూడ మరియు సాగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు మరియు గ్రామ పంచాయతీలలో ప్రచార రథం తో పాటు కళాకారుల బృందం చే నీటి సంరక్షణ పనులపై పాటలు పాడుతూ ప్రజల కు అవగాహన కల్పించడం జరుగుతుంది అని శ్రీ ఎన్ బాలకృష్ణ ఏపీ డి క్లస్టర్ మిర్యాలగూడ తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బాలకృష్ణ ఏపిడి మిర్యాలగూడ శేషగిరి శర్మ ఎంపీడీవో మిర్యాలగూడ మోహినాలి ఎంపీడీవో అడవిదేవులపల్లి మాడుగులపల్లి ఎంపీడీవో వంశీదర్, మిర్యాలగూడ డిపిఎం సూరనాయక్ మాడ్గులపల్లి ఏపీఓ ఎన్ శ్రీనివాస్ రెడ్డి ఎపిఓ ఏపీఓ లు శ్రీనివాస్ శ్యామల కళావతి ఈసీ మిర్యాలగూడ బాలు ఈసీ మాడుగులపల్లి నరసింహ చారి, క్లస్టర్ టీ ఎ మిర్యాలగూడ భాగ్యలక్ష్మి, ప్లాంటేషన్ సూపర్వైజర్ ఏపీఎం కృష్ణమూర్తి, దిలీప్, అందరు ఈజీఎస్ మరియు ఐకెపి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

-ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలీ

-ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మే



బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల లక్ష్యం అని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్కు వినిపించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై సంబంధిత ఎస్హెచ్వోలతో ఫోన్లో మాట్లాడి వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం అందిస్తామనిపేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అనేక సమస్యలుపరిష్కారమవుతున్నాయని, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరుగుతోందని ఎస్పీ తెలిపారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

ముధోల్: 11మే(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. సోమవారం ముధోల్ గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం వచ్చి పనులను తొందరగా చేసుకొని వెళ్లాలన్నారు. ఎండ తీవ్రత కారణంగా జాగ్రత్తలు పాటించాలని కూలీలకు సూచించారు. కొలతల ప్రకారం పనులను చేయాలన్నారు. అనంతరం కూలీల హాజరు పట్టికను పరిశీలించి సిబ్బందికి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి , మే 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ మండలం రమేశ్వర్పల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశల కార్యక్రమంలో ప్రభుత్వ ‸లహాదారు షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు. రమేశ్వర్పల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లుల గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ గారు ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహప్రవేశం చేసిన లబ్దిదారులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.దఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, పీసీసీ డెలిగేటు ఎడ్ల రాజిరెడ్డి,భిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీంరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయబావిలో కాలుజారీపడి రైతు మృతి

కామారెడ్డి, మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సొంత వ్యవసాయ పొలం వద్ద ఉన్న బావిలో కాలు జారిపడి ఓ రైతు మృతి చెందినఘటన కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుర్మ జోగిని లింగం(50) ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం రాత్రి పొలం దగ్గరికి వెళ్లాడు. ఉదయం అయినా ఇంకా తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలం వద్ద అంతటా వెతికారు. ఎక్కడా లింగం జాడ కనిపించలేదు. దాంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. పొలం వద్ద ఉన్న బావి వద్ద కాలు జారిన ఆనవాళ్లు కనిపించడంతో బావిలో వెతకగా లింగం మృతదేహం లభ్యం అయింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. లింగం మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

తెలంగాణ పత్రిక
TELANGANA PATREKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నీటి వసూళ్ల పర్వం

-ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 11



నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం నిర్మించిన జగిత్యాల అర్బన్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రస్తుతం 'నీటి' మాఫియా రాజ్యమేలుతోంది. ఇక్కడ నివాసముంటున్న పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు యథేచ్ఛగా అక్రమ వసూళ్లకు పాల్పడుతుండటం కలకలం రేపుతోంది.కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కాలనీకి చెందిన మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి, అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ కి తమ కష్టాలను ఏకరువు పెట్టారు. కాలనీలో నీటి సరఫరాను పర్యవేక్షించే అయూబ్ ఖాన్ అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. "నీళ్లు రావాలంటే 3,500 రూపాయలు మామూళ్లు ఇచ్చుకోవాల్సిందే" అంటూ సదరు వ్యక్తి బహిరంగంగానే హుకుం జారీ చేస్తున్నాడని, నిరుపేద కుటుంబాల దగ్గర ఈ స్థాయిలో డబ్బులు వసూలు చేయడం దారుణమని వారు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. లంచం ఇవ్వని ఇళ్లకు నీటి సరఫరా నిలిపివేస్తూ, పైపులైన్ రిపేర్ల పేరుతో అక్రమ దందాను సాగిస్తున్న సదరు వ్యక్తిని వెంటనే విధుల నుండి తొలగించాలని మహిళలు డిమాండ్ చేశారు. కాలనీలో కనీస పారిశుధ్యం కరువైందని, మురుగు నీరు రోడ్లపై నిలిచి నరకప్రాయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై స్పందించిన అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ నీటి సరఫరాలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని బాధితులు హెచ్చరించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తాం

జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మి కాంతారావు

కామారెడ్డి, మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపిట్లం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. ఈ నెల 16న మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని సౌకర్యాలతో ఆసుపత్రిని తీర్చిదిద్దుద్దామని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే, వైద్య సేవల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ విజయ్ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ రోహిత్ కుమార్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సొసైటీ పాలక మండలి బాధ్యతల స్వీకరణ



పాపన్నపేట, ప్రతినిధి మే 11: (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని కొత్తపల్లి రైతు సేవా సహకార బ్యాంకు పాలక మండలి సభ్యులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకుల పాలకవర్గాలకు మరో ఆరు నెలల పాటు పదవీకాలాన్ని పొడిగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పాలక మండలి చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ త్యార్ల రమేష్ గుప్త మాట్లాడుతూ కొత్తపల్లి సహకార బ్యాంకు రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తుందన్నారు. గడిచిన ఆరేళ్లలో కొత్తపల్లి సొసైటీని ముందు వరుసలో ఉంచామన్నారు. రైతుల శ్రేయస్సుకోసం పాలక మండలి విశేషంగా కృషి చేస్తుందని గుర్తు చేశారు. కొత్తపల్లి సొసైటీ పరిధిలో వినియోగదారుల పెట్రోల్ పంపులు డీలర్ పంపుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. త్వరలో సిఎన్జి, ఎలక్ట్రిక్ వాహనాలకు రీఛార్జి పాయింట్లు అందుబాటులోకి తెస్తామన్నారు. పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరింత బాధ్యతతో పనిచేస్తామని తెలిపారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలకమండలి రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లప్ప, మండల నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తూరి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు గుప్తా, ప్రసాద్ రావు, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, సిబ్బంది, సంఘ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# గొప్ప గొప్ప నాయకులంతా యువజన కాంగ్రెస్ నుండి వచ్చారు

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి )



గొప్ప గొప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ముందుగా యువజన కాంగ్రెస్లో పనిచేసి రాజకీయ నాయకులుగా ఎదిగారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు సూచించారు. సోమవారంకామారెడ్డి జిల్లాభిక్కనూరు పట్టణంలోని ఎస్.వి గార్డెన్‌లో భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు హాజరై యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులకు నియామక పత్రాలను షబ్బీర్ అలీ చేతుల మీద, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ అందజేశారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ అనేది కేవలం ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదని, భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసే పాఠశాల అని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎన్నో గొప్ప నాయకులు యువజన కాంగ్రెస్ నుంచే ఎదిగారని గుర్తు చేశారు. తాను యువజన కాంగ్రెస్‌లో పనిచేసిన రోజులను గుర్తు చేసుకుంటూ, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని తెలిపారు. అసెంబ్లీలోకి చొచ్చుకెళ్లిన ఉద్యమంలో పాల్గొన్నందుకు నెలరోజుల పాటు జైలుశిక్ష అనుభవించానని, కానీ ప్రజల కోసం చేసిన ఆ పోరాటమే తన రాజకీయ జీవితానికి బలమైందని చెప్పారు. కేవలం 30 సంవత్సరాల వయసులోనే మంత్రి అయ్యానంటే దానికి కారణం యువజన కాంగ్రెస్‌లో చేసిన పోరాటాలేనని వివరించారు. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా యువజన కాంగ్రెస్ నాయకుల పోరాటాలను గుర్తు చేసుకుంటున్నారని, పోరాట స్ఫూర్తి ఉన్న వారికే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. యువత ఎప్పుడూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రతిపక్షాల అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలపై ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే యువత పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. యువత ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గుర్తింపు ఇస్తుందని, భవిష్యత్తులో రాజకీయ అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ గారు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా శ్రీనివాస్, గుడుగుల శ్రీనివాస్, ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, సుతారి రమేష్, మహేందర్ రెడ్డి, తిరుమల గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, పట్టణ మరియు మండల అధ్యక్షులు, ఐరేని సందీప్, శ్రీనివాస్, రాజ గౌడ్, నరేందర్ రెడ్డి, పాత రాజు, అంకం కృష్ణారావు, డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, రాజ బాబు గౌడ్, విజయ్, నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్, అజ్మత్, మహేష్, హనుమాన్ల రామ్ కుమార్, ప్రభాకర్ గౌడ్, నాగేంద్ర వర్మ, సమరసింహారెడ్డి, రాజారెడ్డి, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ మండలాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 13 వ తేదీన పాలిసెట్

-పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
-జిల్లా వ్యాప్తంగా 11 పరీక్షా కేంద్రాలు
-నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

నంగునూరు, మే 11(తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, వ్యవసాయ, వెటర్నరీ డిప్లొమా కోర్సులలో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష(పాలిసెట్ – 2026)ను ఈ నెల తేదీ 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు పాలిసెట్ సిద్ధిపేట జిల్లా సమన్వయకర్త, రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ఈ పరీక్ష 13వ తేదీన ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందన్నారు. సిద్ధిపేట జిల్లాలో పాలిసెట్ కోసం 4037 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా వీరు పరీక్ష రాసేందుకు 11 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్, చినకోడూరు మండలం మెట్టుబండలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, పొన్నాల లోని ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎ, బి కేంద్రాలు, సిద్ధిపేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రతిభా డిగ్రీ, పీజీ కళాశాల, హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల, గజ్వేల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆదర్శ ఆశ్రమ(గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్) పాలిటెక్నిక్ లలో పరీక్షను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పాలిసెట్ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులను గం. నుండి పరీక్ష కేంద్రం లోకి ఉదయం పది గంటల నుండి ఉదయం 11 గంటల వరకు అనుమతిస్తారని చెప్పారు. విద్యార్థులు ఉదయం పది గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ఓఎంఆర్ షీట్ రెండు వైపులా వివరాలు పూర్తి చేసి సంతకం చేయాల్సి ఉంటుందని అన్నారు. దీనికోసమే విద్యార్థులను ఉదయం పది గంటలకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ లు, కాలిక్యులేటర్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. వాటిని తీసుకు రావద్దని తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట పాలిసెట్ హాల్ టికెట్, హెచ్. బి.పెన్సిల్, ఎరేజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను, ఏదయినా ఫోటో గుర్తింపు కార్డు(ఆధార్ కార్డు లేదా విద్యార్థి గుర్తింపు కార్డు) తెచ్చుకోవాలని సూచించారు.

# శేరిలింగంపల్లిలో వికలాంగులకు అండగా హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం మే 11,(తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లిలో హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ సంస్థ మరోసారి తమ సేవా భావాన్ని చాటుకుంది. సంస్థ ఆధ్వర్యంలో 15 మంది వికలాంగులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా వికలాంగులకు రూ.500 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సమాజ సేవలో భాగంగా మరింత మంది నిరుపేదలకు, వికలాంగులకు సహాయం అందించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సంస్థ సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా 9133113322 నంబర్‌కు ఆర్థిక సహాయం అందించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "మా సంస్థ అందరి కోసం పనిచేస్తోంది. కుల, మత భేదాలు లేకుండా సేవలు అందిస్తున్నాం. ప్రతి నెల 10వ తేదీన వికలాంగులకు రూ.500 చెక్కులు అందజేస్తున్నాం" అని తెలిపారు. హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ సంస్థ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ గవర్నమెంట్ వద్ద రిజిస్ట్రేషన్ పొందిన సంస్థగా, అంతర్జాతీయ స్థాయిలో కూడా సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్, షైక్ అహమ్మద్, శివకుమార్, శంకర్ రావు, ధర్మేందర్, టాస్లీమ్ బేగం, ఎం.డి గౌస్, ఎం.డి నిస్సర్ తదితరులు పాల్గొన్నారు..

# కొదురుపాక జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థికి సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక

పదవ తరగతి పరీక్షల్లో బోయిన్పల్లి మండల టాపర్ గా నిలిచిన కొదురుపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కుదుడుల మహేశ్వరి తండ్రి ఎల్లయ్య విద్యార్థి 525 మార్కులతో బోయినపల్లి మండల టాపర్ గా నిలిచింది.రవీంద్రభారతిలో బిసిటిఏ ఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో మండల వారీగా టాపర్ విద్యార్థులకి ప్రతిభా పురస్కార్ కార్యక్రమంతో సత్కరించడం జరిగింది. అందులో భాగంగా కొదురుపాక జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని కూడుదుల మహేశ్వరి 565 మార్కులతో బోయినపల్లి మండల టాపర్ గా నిలిచినా ఆమెకు ప్రతిభా పురస్కార్ అవార్డు తో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఇన్చార్జి హెచ్ఎం మాధవి లత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.మా కొదురుపాక గ్రామముకి చెందిన కూడుదుల మహేశ్వరి మండల టాపర్ గా నిలవడం మాకెంతో గర్వంగా ఉందని అలాగే ఇప్పటినుండి ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి పూర్తి సహకార సహకారాలు మా నుండి అందిస్తామని కొదురుపాక గ్రామ సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్ తెలిపారు.అలాగే వందకి 100% విద్యార్థులు ఉతీర్ణత కావడానికి కారుకలు అయినా అధ్యాపక బృందానికి మరియు తల్లిదండ్రులకి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి





**-రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**

కామారెడ్డి ,మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ, రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో తరచుగా సమీక్ష సమావేశాలు నిర్వహించి, మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎలక్టోరల్ రోల్ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రారంభానికి ముందుగా ఎస్ ఐ ఆర్మ్యాపింగ్ శాతాన్ని పెంచాలని, అలాగే మ్యాపింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులకు ఎలక్టోరల్ రోల్ ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పనులను ప్రత్యేక దృష్టితో పర్యవేక్షించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, పారదర్శకంగా స్పష్టతతో కూడిన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేయాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ కామారెడ్డి తహసీల్దార్ కామారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డి గూడెంలో నూతన ఇందిరమ్మ ఇండ్లు, ఫార్మేషన్ రోడ్డు ప్రారంభించిన..ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ప్రతినిధి//మే 11:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గం లోని వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం నుంచి ముల్కపట్నం గ్రామం వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులను మరియు ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధి దారుల తో కలసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియ జేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆత్మగౌరవం కోసం పని చేస్తోంది అన్నారు. గత పదేళ్లుగా ఇల్లు లేక ఇబ్బందులు పడ్డ నిరుపేదలకు ఈ రోజు శాశ్వత నివాసం లభించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తోంది అన్నారు. పార్టీలు, కులాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రాతిపదికగా తీసుకుని మేము ఇళ్లను మంజూరు చేస్తున్నాము. నియోజకవర్గంలో 3500ఇళ్లను మంజూరు చేశాము, ఇంకా మిగిలిన అర్హులైన వారికి కూడా త్వరలోనే ఇళ్ళు అందిస్తాం. త్వరలో పట్టణంలో 2500నూతన ఇళ్ళు అందిస్తాం అని అన్నారు. ప్రతి ఒక్కరికీ గూడు, నీడ కల్పించడమే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్స్, మండల నాయకులు, కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్**

కామారెడ్డి ,మే 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానీ గ్రామాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి తేమ తరుగు పేరుతో రైస్ మిల్లర్లు రైతులనుండి రెండు మూడు కిలోల వరకు తరుగు తీసేస్తున్నారని ఇలాంటి రైతులను ఇబ్బంది కలిగించే రైస్ మిల్లర్ల పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారంకలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కు మెమోరాండం సమర్పించారు. నేటికీ వరి కొనుగోలు ప్రారంభం కానీ గ్రామాలలో వెంటనే కొనుగోలు ప్రారంభించి,గన్ని బ్యాగులు,లారీల కొరత లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి. తరుగు పేరుతో రైస్ మిల్లుల దోపిడిని అరికట్టి,ధాన్యం అమ్మిన 24 గంటల్లోపే రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయాలి. సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాఅనంతరం జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న 9 డిమాండ్లపై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం నేతలు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరాం నాయక్ ,కొత్త నర్సింహులు జిల్లా నాయకులు దొడ్లేమోహన్ , గంగారెడ్డి, శేఖర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంపులు వ్యక్తి వికాసాన్ని పెంపొందిస్తాయి

**-మండల విద్యాధికారి దీప్లా రాథోడ్**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 11



విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వ్యక్తి వికాసాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపు నిర్వహించినట్లు మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ అన్నారు. సోమవారంమండల కేంద్రంలోని మాడల్ స్కూల్ లో విద్యా వారోత్సవాలో భాగంగా వేసవి శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ తోపాటు మండల విద్యాధికారి దీప్లా రాథోడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాణికు మారి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శివానందం ఎంపీడీవో దామోదర్ తో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజు ఉదయం 8నుంచి 12 గంటల వరకు సమ్మర్ క్యాంపు ఈ నెల 11 నుండి 26 వరకు15 రోజులపాటు కొనసాగుతుందన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేందుకే క్యాం పులని, విద్యార్థుల్లో దాగివున్న వెలికి తీసి ఆత్మవిశ్వాసం, పెంపొందించి వ్యక్తిత వికాసం మానసిక ప్రశాంతత కోసం ఎంతోఉపయోగ పడతాయన్నారు. యోగా ధ్యానం కళ ప్రతిభలను వెలికి తీసే శిక్షణ శారీరక దృఢత్వాన్ని పెంచే క్రీడా కార్యక్రమాలు తో పాటు డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

## సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా విద్యాధికారి శారదా**



పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో టి -ఫైబర్ సంస్థ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే సమ్మర్ క్యాంపును సోమవారం రోజున జిల్లా విద్యాధికారి శారదా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఈ వో శారదా మాట్లాడుతూ పెద్దపల్లి ప్రాంతం కు చెందిన విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపు యందు విద్యార్థులకు కృత్రిమ మేధా తో పాటు రోబో?టేక్స్ పై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అకాడమీక్ మానటరింగ్ అధికారి పి ఎం షేక్, మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, సిఆర్పి బాలసాని వెంకటేశం, టి - ఫైబర్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని ఉప్పులింగాపూర్, వెల్దుర్తి, హస్తాల్‌పూర్, శేరీలా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ శ్రీనివాసులు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్‌చార్జీలకు సూచించారు.వడ్లను త్వరితగతిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం, తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే గిర్దావర్ లేదా తహసీల్దార్‌ను సంప్రదించాలని రైతులకు సూచించారు. రైతులు సహకరించి వడ్ల కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ఏఈ ఓ మజీద్ అలీ మరియు రైతులు పాల్గొన్నారు.

## కొలువుదిరిన సహకార పాలకవర్గం



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):

హైకోర్టు తీర్పు జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం వెల్దుర్తి మండల ప్రాథమిక ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం విధులు చేరారు. మెదక్ సహకార శాఖ మెమో సంఖ్య రిజిస్టర్ నెంబరు 11 72 , 2025 మెదక్ ఈ4 మే 2026 సూచనల ప్రకారం19 డిసెంబర్ 2025 కమిటీ రద్దయినట్టు హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు పిఎస్ఎస్ సీఈఓ అశోక్ తెలిపారు14 ఫిబ్రవరి 2025 నాటి కమిటీని కొనసాగించాలని ఉత్తర్వులు వచ్చినందున తిరిగి సోమవారం చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు విధుల్లోకి వచ్చినట్లు సీఈఓ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అనంత రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ మురళి డైరెక్టర్ కృష్ణ గౌడ్ పోతిరెడ్డి నరసింహులు శ్రీనివాస్ టు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకి ఎ. S. S. O ద్వారా పుస్తె మట్టెలు పంపిణీ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 11




వీంంశీ ద్వారా పుస్తేమట్టలు అందజేత చిన్న శంకరంపేట మండలం సంగాయిపల్లి గ్రామంలో తండ్రిలేని నిరుపేద వధువు వేముల అఖిల వివాహాని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ వధువు వివాహానికి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తిగళ్ళ రామచంద్రం ద్వారా పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తిగళ్ళ రామచంద్రం గ్రామ సర్పంచ్ గంగాధర్ ఉప సర్పంచ్ గొల్ల లక్ష్మీ రాజు వార్డు మెంబర్లు తోట కృష్ణ కర్నె కుమార్ మాజీ ఉపసర్పంచ్ కర్నే సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలల్లో ఫీజులను కట్టడి చేయాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ...
-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 11:(తెలంగాణ పత్రిక):-



అడ్మిషన్ ప్రారంభం రోజే 60 శాతం ఫీజులు కట్టాలని కార్పొరేట్ పాఠశాలలు కాలేజీలు విద్యార్థులను మరియు వాళ్ళ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నాయని వెంటనే వాటికి అడ్డుకట్ట వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా వసూలు చేసే కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఇంటర్మీడియట్ గ్రూపులకే వేరు వేరు పేర్లు పెడుతూ స్టార్ గ్రూప్ అని 120 గ్రూప్, సూపర్ 60 అని, స్పార్క్ గ్రూప్ అని అడ్వాన్స్ గ్రూప్ అని వివిధ పేర్లతో మభ్యపెడుతు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నాయని అన్నారు.

# కామారం తండాలో మొదటి విడత జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ప్రారంభం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 11

చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో జననగన సర్వే సోమవారం ప్రారంభించారు. ప్రజలందరూ జననగరణ సర్వేకు సహకరించాలని సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ స్వర్ణలత, సూపర్వైజర్ కుషాల్,ఎన్యూమరేటర్స్ విజయ, విద్యాసాగర్, ఉపసర్పంచ్ విజయ, వార్డ్ మెంబర్స్, మోహన్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-ఆయా శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , మే 11 (తెలంగాణ పత్రిక):

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలపై వినతులను జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 94 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన బి. హన్సిక తనకు ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని, స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునేందుకు కుల ధృవీకరణ పత్రం అత్యవసరం అయినందున తనకు వెంటనే కుల ధృవీకరణ పత్రం మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామపంచాయతీకి చెందిన ఆవుల వసంత తనకు ఇంటి నిర్మాణం కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న అనుమతి మంజూరు చేయడం లేదని ఇంటిని నిర్మించు కునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరపాలక సంస్థకు చెందిన లింగం వెంకట్ రెడ్డి అయోధ్య నగర్ పరిధిలో ఇంటి యజమాని రేకుల ఇండ్లు నిర్మించుకుని దానికి తగిన పన్ను మాత్రమే చెల్లిస్తున్నారని, 6 సంవత్సరాల క్రితం ఆ రేకులను తొలగించి స్లాబ్ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ పాత రేకుల ఇంటి పన్ను మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నందున దానిని పరిశీలించి కొత్త ఇంటికి పన్ను పెనాల్టీతో సహ వసూలు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రీ నమోదు 100 శాతం పూర్తి చేయాలి

-వచ్చే ఖరీఫ్‌కు క్రాప్ బుకింగ్ లక్ష్యాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి
-ప్రతి అర్హ రైతుకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, రైతు బీమా ప్రయోజనాలు అందాలి
-రైతు బీమా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
-ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి పెండెన్సీ లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలి
-వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి, ప్రతినిది మే 11 ( తెలంగాణ పత్రిక )

రైతు రిజిస్ట్రీ నమోదు 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గ్రామాల్లో ప్రతి రైతు రైతు రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు రిజిస్ట్రీ భవిష్యత్తులో యూరియా, సబ్సిడీ విత్తనాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు అనుసంధానం కానున్నందున ఒక్క రైతు కూడా నమోదు కాకుండా మిగలకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో రైతు రిజిస్ట్రీ నమోదు 80 శాతం మాత్రమే పూర్తైందని, ముఖ్యంగా శ్రీరాంపూర్, పెద్దపల్లి మండలాల్లో70 శాతానికి పరిమితమైందని తెలిపారు. ప్రతి ఏఈఓ ప్రతి రోజూ కనీసం 10 మంది రైతుల నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్రాప్ బుకింగ్ 100 శాతం పూర్తి అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో పెండింగ్‌లో ఉన్న రైతు బీమా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు కుటుంబాలందరికీ పథకం ప్రయోజనం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతు బీమా ప్రతిపాదనలు ఆలస్యం లేకుండా వెంటనే పంపించాలని సూచించారు. వచ్చే సీజన్‌లో యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏఈఓల హాజరు 100 శాతం ఉండేలా ఎఫ్ఎల్ఎన్ చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల వేగాన్ని వెంటనే పెంచాలని, ధాన్యం నాణ్యతను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్ఏక్యూ నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. చివరి బస్తా ధాన్యం కొనుగోలు అయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎంఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో ఆర్పీల అడ్డగోలు దోపిడి...

- మహిళా మండళ్ల లోన్లపై భారీ కమిషన్ల వసూళ్లు..?
- "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ బహిరంగ బెదిరింపులా..?
- ఈ లెక్కన చూస్తే గవర్నమెంట్ ఆఫీస్ కంటే ఆర్పీల జీతాలు ఎక్కువ..?

తెలంగాణ పత్రిక మే 11 జగిత్యాల జిల్లా ప్రతినిధి కాముని శ్రీనివాస్



జగిత్యాల జిల్లాలో మహిళా మండళ్లకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న రుణాల వ్యవహారం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. పేద మహిళల అభివృద్ధి కోసం, స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న లోన్లను కొంతమంది ఆర్పీలు (రిసోర్స్ పర్సన్స్) ఆదాయ వనరుగా మార్చుకున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మహిళా సంఘాలకు లోన్లు ఇప్పించే పేరుతో వేల రూపాయలు కమిషన్ రూపంలో వసూలు చేస్తున్నారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం... లక్ష రూపాయల లోన్ మంజూరు చేస్తే రూ.1000 నుంచి రూ.1500 వరకు బలవంతంగా తీసుకుంటున్నారని, రెండు లక్షల రూపాయల లోన్ అయితే రూ.2000కు పైగానే డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. "డబ్బులు ఇవ్వకపోతే ఫైల్ ముందుకు కదలదు లోన్ ఆలస్యమవుతుంది" అంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై మహిళలు ప్రశ్నిస్తే... "మేము తిరుగుతున్నాం... కమిషన్ తీసుకుంటాం... ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి..." అంటూ బహిరంగంగానే సమాధానం ఇస్తున్నారని సమాచారం. అంతేకాకుండా "పైన మా మేడం చూసుకుంటుంది" అంటూ ఎలాంటి భయం లేకుండా మాట్లాడుతున్నారనే ఆరోపణలు ఇప్పుడు మరింత సంచలనంగా మారాయి. జిల్లాలో మొత్తం 74 మంది ఆర్పీలు ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. గ్రామాల వారీగా మహిళా మండళ్లను టార్గెట్ చేస్తూ లోన్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. అసలు ఈ కమిషన్ వ్యవస్థను నడిపిస్తున్నది ఎవరు..? ఈ వసూళ్ల వెనుక ఉన్న పెద్దలు ఎవరు..? సేకరించిన డబ్బులు ఎవరికి చేరుతున్నాయి..? అనే ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాల్సిన పేద మహిళలే ఇప్పుడు అప్పుల కంటే కమిషన్ల భారంతో ఇబ్బందులు పడుతున్నారని బాధితులు వాపోతున్నారు. మహిళల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలోనే అవినీతి ఆరోపణలు రావడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కమిషన్ల పేరుతో వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, పేద మహిళలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

– తరువాయి భాగం రేపటి సంచికలో తెలంగాణ పత్రిక లో

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి







**-రాబోయే 15 రోజుల్లో 90% మ్యాపింగ్ పూర్తి చేయాలి**
**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**-అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజ కవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, ఏ నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు.మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి







**-రాబోయే 15 రోజుల్లో 90% మ్యాపింగ్ పూర్తి చేయాలి**
**-ఏ నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**
**-ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి**
**-వీవీఐపీ ,వీఐపీ, ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి**
**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక )

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం ఇప్పటికే 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా వెనుకబడి ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, ఏ నిజమైన ఓటరు తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు.ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే సంచలన వార్తలు రాకుండా చూడాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఎన్నికల విభాగం అధికారి విజయ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఏరియా జీఎం చేతుల మీదుగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 11

రుద్రంపూర్ సివిఆర్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన స్టడీ రూమ్‌లో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఈరోజు జీఎం కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, అభ్యర్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల నిరంతర శ్రమతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ యువత అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు, అవసరమైన అధ్యయన వాతావరణాన్ని కల్పించేందుకు ఇటువంటి స్టడీ రూమ్‌లు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల అభివృద్ధి కోసం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు తీసుకున్న ప్రత్యేక చొరవను యూనియన్ నాయకులు కొనియాడారు. అభ్యర్థులకు అవసరమైన అధ్యయన వాతావరణం కల్పిస్తూ వారి భవిష్యత్తు పురోగతికి సింగరేణి యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



ఏరియా జీఎం షాలెం రాజుతో పాటు ఎస్ఓ టు జీఎం కోటి రెడ్డి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్లు పర్సనల్ మేనేజర్ తిరుపతి , (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున రావు, (ఐఎన్‌టీయూసీ) వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ (ఐఎన్‌టీయూసీ) పిట్ కార్యదర్శి సాగర్ ఇతర అధికారులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని

**-నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 11 (తెలంగాణ పత్రిక):





అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి కొత్తపల్లి రామయ్య పల్లి శెట్టిపల్లి కలాం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా నరసపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఇందిరమ్మ గృహాలను నిర్మించుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల వలన పేదల జీవితాల్లో వస్తున్న మార్పులను చూసి ప్రశంసించారు. పార్టీలకతీతంగా గ్రామాల్లో ఉన్న ప్రతి నిరుపేదకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు మంజూరు చేయించి కట్టించే బాధ్యత నాదేనని సూచించారు.శెట్టిపల్లి కలాం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అధైర్య పడకుండా నిశ్చితంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో వచ్చే యాడాదికల్లా కొనుగోలు కేంద్రానికి స్థలాన్ని కేటాయించే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి సుధాకర్ గౌడ్ నరసింహారెడ్డి మల్లేశం కృష్ణ గౌడ్ అక్షయ్ గౌడ్ పోతిరెడ్డి దుర్గ గౌడ్ అన్వేష లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పొద్దుతిరుగుడు కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రావాలి: రైతుల రాస్తారోకో



ఇల్లంతకుంట మే 11 తెలంగాణ పత్రిక

పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో చేపట్టారు. స్థానిక వివేకానంద చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సురేష్, ఎస్సై సిరిసిల్ల అశోక్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులతో చర్చలు జరిపి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. పలువురు రైతులు మాట్లాడుతూప్రభుత్వం వెంటనే స్పందించి పొద్దుతిరుగుడు పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## జిల్లాలో అత్యంత ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

**-జిల్లాలో 19206 రైతుల నుండి 90 వేల 685 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**-8326 మంది రైతులకు 96.42 కోట్లు అకౌంట్లో జమ**
**-జిల్లా పౌరసరపరాధికారి నిత్యానంద్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 మే



మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతుందని. జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ 533 కొనుగోలు కేంద్రాల ద్వారాజిల్లాలో 19206 రైతుల నుండి 90 వేల 685 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని 8326 మంది రైతులకు 96.42 కోట్లు అకౌంట్లో జమ చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ వేగం పుంజుకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు రవాణా సంబంధిత విషయాలలో ప్రణాళిక బద్దంగా వ్యవహరించి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

# బండి సంజయ్ కుమారుడి అరెస్ట్‌కు డిమాండ్

**-సిరిసిల్ల పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యువజన విభాగం నిరసన్న**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 11, తెలంగాణ పత్రిక







కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిరిసిల్ల పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీఐకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, పోక్సో కేసు నమోదు అయి 48 గంటలు గడిచినా ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సాధారణ ప్రజలపై కేసులు నమోదైతే వెంటనే అరెస్టులు చేసే పోలీసులు, అధికారంలో ఉన్నవారి విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. ఒక ఆడబిడ్డకు అన్యాయం జరిగితే భారత రాష్ట్ర సమితి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. "పేదోనికి ఒక న్యాయం.. అధికారంలో ఉన్నవారికి మరో న్యాయమా..?" అంటూ ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే బండి సంజయ్ కుమారుడిని అరెస్ట్ చేసి కేసుపై వేగంగా విచారణ జరపాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన నాయకులు కత్తెర వరుణ్, సుంకపాక మనోజ్, హరీష్, శీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో ప్రమాదవశాత్తు పడి ఇద్దరు బాలురు మృతి

ముథోల్:మే11(తెలంగాణ పత్రిక)





ప్రమాదవశాత్తు ముథోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో గల రంగరికుంట చెరువులో పడి ఇద్దరు బాలురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత ఐదు రోజుల క్రితం విట్టోలి గ్రామంలో బంధువులైన బాలాజీ ఇంటికి వేసవి సెలవుల్లో ఇద్దరు బాలురు వచ్చారు. సోమవారం ఉదయం స్నేహితులతో కలిసి నిఖిల్ (15), స్వరాజ్ (14) ఇద్దరు బాలురు సరదాగా ఆడుకోవడానికి చెరువులోకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. తానూర్ మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన నిఖిల్, మహారాష్ట్రలోని నాందేడ్ కు చెందిన స్వరాజ్ వారని వివరించారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ బిట్ల పెర్సిస్ పరిశీలించి నిఖిల్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# దొంగతనాలను ఛేదించి దొంగలను పట్టుకున్న కామారెడ్డి టౌన్ పోలీసులు

**-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**




కామారెడ్డి, మే 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి టౌన్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో మూడు వేర్వేరు చోరీ కేసులను ఛేదించారు. ఇద్దరు నిందితులు, ఇద్దరు జువెనైల్స్ సహా మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేసి నగదు, ఆటో, బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. మే 7 రాత్రి కామారెడ్డిలోని శ్లోక లిక్కర్ మార్ట్ షట్టర్ తాళాలు పగులగొట్టి రూ. 50 వేల నగదు చోరీ చేశారు. సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేసిన పోలీసులు, మున్సిపల్ కార్యాలయం ఎదుట వాహన తనిఖీల్లో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు షేక్ ఇర్ఫాన్, మహమ్మద్ నూరుద్దీన్, ఒక జువెనైల్‌గా గుర్తించారు. మరో నిందితుడు అఖిల్ పరారీలో ఉన్నాడు. నిందితులు హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఆటో దొంగిలించి, అదే వాహనంలో కామారెడ్డికి వచ్చి చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వీరి నుంచి రూ. 16,500 నగదు, ఆటో రిక్షా, ఇనుప రాడ్ స్వాధీనం చేసుకున్నారు. ఇర్ఫాన్‌పై మీర్‌చౌక్, డబీర్‌పుర, అఫ్జల్‌గంజ్‌లో, అఖిల్‌పై చందానగర్, బాలానగర్‌లో కేసులు ఉన్నాయి. ఏటీఎం కార్డు మార్పిడి మోసం మే 7న సిరిసిల్ల రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద తిమ్మకపల్లికి చెందిన గుర్రాల శ్రీనివాస్‌కు సహాయం చేస్తానని నమ్మించి, గడ్డమీది రమేష్ అనే నిందితుడు ఏటీఎం కార్డు, పిన్ నెంబర్ తెలుసుకున్నాడు. అసలు కార్డు తన వద్ద ఉంచుకొని నకిలీ కార్డు ఇచ్చి రూ. 20 వేల నగదు డ్రా చేశాడు. విచారణలో ఏప్రిల్ 28న ఓ మహిళపై దాడి చేసి ఏటీఎం కార్డు లాక్కొని రూ. 37 వేలు డ్రా చేసినట్లు తేలింది. నిందితుడు రమేష్‌పై 2010 నుంచి నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో 36 కేసులు ఉన్నాయి. పోలీసులు రూ. 20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏటీఎం వినియోగ సమయంలో అపరిచితుల సహాయం తీసుకోవద్దని, పిన్ నెంబర్ చెప్ప వద్దని వివరించారు.

# జనగణన గృహ జాబితా ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి







**-మే 11 నుంచి జూన్ 9 వరకు జిల్లాలో గృహ జాబితా సర్వే నిర్వహణ**
**-ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి**
**-ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి**
**-పెద్దకల్వల గ్రామంలో జనగణన కార్యక్రమం, పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో జనగణన గృహ జాబితా ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మే 11 నుంచి జూన్ 9, 2026 వరకు జిల్లాలో జనగణన గృహ జాబితా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గృహ జాబితా సర్వేలో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, ఫోన్, ఇంటర్నెట్ సదుపాయం, ఆహారపు అలవాట్లు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నల వివరాలను ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1548 హౌసింగ్ లిస్ట్ బ్లాకులు (నూదీ) గుర్తించగా, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని తెలిపారు. మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు తప్పనిసరిగా క్యూ ఆర్ కోడ్ ఉన్న ఐడీ కార్డులు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి హౌసింగ్ లిస్ట్ బ్లాక్‌కు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి గృహ జాబితా ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జనగణన చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ వివరాలు అందించాల్సిన బాధ్యత ఉందని, ఎవరూ వివరాలు ఇవ్వకుండా నిరాకరించరాదని స్పష్టం చేశారు. అనంతరం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తదుపరి పెద్దపల్లి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలుచేశారు. నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, ఎక్కువ సంఖ్యలో హమాలీలు, అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ జనరేషన్ వంటి ప్రక్రియలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటల కొనుగోలులో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలి






**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**
**-పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా**


భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 11

జిల్లాలో దాన్యం మొక్కజొన్న పంటల కొనుగోలులో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలులో అధికారులు రైస్ మిల్లర్స్ ఏకమై రైతులకి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఆరు కాలం కష్టపడి పంటలు పండించి అమ్మే సమయంలో ప్రభుత్వం ఆరురకాల టెస్ట్ లు నిర్వహించి వాటిలో పాస్ అయితే అప్పుడు కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతులు ధాన్యం ప్రభుత్వం కొనలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఒక్క సుజాతనగర్ లోనే 12 టన్నుల ధాన్యం అమ్మకానికి రైతులు తీసుకొస్తే కేవలం 360 టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు. లేకుంటే తరుగుల పేరుతో ఐదు నుంచి పది కిలోలు ధాన్యం అదనంగా ఇస్తే కొంటామనీ రైస్ మిల్లు యజమానులు బాహటంగా చెబుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులు దిక్కులేని స్థితిలో ప్రైవేటు వర్తకులకి తక్కువ రేట్ కి అమ్ముకోవడం లేదంటే ఐదు నుంచి పది కేజీలు తరుగుతో రైస్ మిల్లుకు అమ్ముకోవడం జరుగుతుందని దీనికి బాధ్యత ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం దేనిని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మొక్కజొన్న జిల్లాలో ఎకరానికి 40 నుంచి 50 దిగుబడి అవుతుంటే కేవలం ఎకరానికి 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని కండిషన్ పెట్టడం సరైనది కాదని ఆయన అన్నారు 24 వేల రూపాయలు క్వింటాకు మద్దతు ధర ప్రభుత్వం పేర్కొంటే కేవలం 1700 మాత్రమే చెల్లిస్తున్నారని ఇది రైతులని మోసం చేయడం తప్ప మరోటి కాదని ఆయన అన్నారు జిల్లాలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందని అధికారులు యొక్క కాలసత్వం వలన ప్రవేటు దళారులు విచ్చలవిడిగా రాజ్యం వెళుతున్నారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించటం లేదని ఆయన అన్నారు ఒకవైపు ధాన్యం మొక్కజొన్న కొనుగోలు జరుగుతున్న అక్రమాలను పట్టించుకోకపోగా ఈ జిల్లా ప్రాజెక్టుల పట్ల మంత్రులు ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యధోరణి తో వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు సీతారామ ప్రాజెక్టుకి కేటాయించాల్సిన 8000 కోట్లు జిల్లా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ కి కేటాయించాల్సిన 5000 కోట్లు తక్షణమే కేటాయించి ఇద్దరు పరాధిపతి అయిన పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు వలస ఆదివాసీల గ్రామాల్లో కనీస సౌకర్యాల కోసం కృషి చేయాలని పేర్కొన్నారు పట్టాలకి వారికి హక్కు కల్పించాలని అదేవిధంగా క్యాస్ట్ సర్టిఫికెట్స్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య లీక్కీ బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు వీర్ల రమేష్ మొరంపుడి శ్రీనివాసరావు వాంకుడోత్ కోబాల్ భూక్యా రమేష్ తులసి రామ్ దొడ్డ లక్ష్మీనారాయణ నాగకృష్ణ కాట్రాళ్ల తిరుపతిరావు బొల్లి సత్యనారాయణ కే సత్య వి వాణి నాగకృష్ణ మాధవి వినోద సమ్మిరెడ్డి భద్రయ్య దేవా ఉమేష్ సురేష్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# వేసవి శిబిరంతో మానసిక వికాసం

నంగునూరు, మే 11(తెలంగాణ పత్రిక):





వేసవి శిబిరాల వల్ల విద్యార్థుల్లో మానసిక వికాసంతో పాటు సృజనాత్మకత పెరుగుతుందని అక్కెనపల్లి మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు మంద జానయ్య చెప్పారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని అక్కెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్లో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మానసిక వికాసానికి దోహదపడే అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ వేసవి శిబిరం మండుటెండల్లో తిరగకుండా విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. దీనివల్ల విద్యార్థులకు వినోదం, విజ్ఞానం అంది సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను, ఇష్టాలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు . చదువుతోపాటు జ్ఞానాన్ని పెంపొందించే అంశాలు శిబిరంలో ఉంటాయన్నారు. ఇంగ్లీష్ భాషపై పట్టు కోసం గ్రామర్, కంప్యూటర్ బేసిక్స్, చేతిరాత, డ్రాయింగ్, క్రాఫ్టింగ్, నైతిక విలువలు, అలంకరణ సామాగ్రి తయారీ, హ్యాండ్ వర్క్, పోటీ పరీక్షలను రాసే విషయాలను శిబిరంలో నేర్పిస్తామని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఈ నెల 11వ తేదీ నుండి 25 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతుందని చెప్పారు.